
# తమాషా గారడీ!

పొత్తూరి విజయలక్ష్మి



''ప్రపంచ ప్రఖ్యాత మెజీషియన్ ప్రోగ్రామ్ నడుస్తోంది సిటీలో వస్తావా వెళ్దాం!'' అని ఫోన్ చేశారు మా ఫ్రెండ్స్. రానన్నాను.

''డబ్బులు మేమే పెడతాం. సరదాగా రా!'' అన్నారు.

అయినా రాననే అన్నాను. ''ఫ్రీగా రమ్మన్నా రాకపోవడం ఏం మాయరోగం!'' అంది చుట్టాల్లో మొహమాటం వుంటుంది గానీ ఫ్రెండ్స్‌కి అటువంటివేమీ వుండవుగా మరి.

''ఏం చేస్తాం? నాకు విసుగు'' అన్నాను.

''నీకీ జన్మలో బుద్ధిరాదు'' అని ఫోన్ పెట్టేసింది.

దానికంత చిరాకేస్తే నేనేం చెయ్యను? అయినా పుల్లారెడ్డి వాళ్ల జీడిపప్పు పాకం తిన్న వాడిని పట్టుకుని బెల్లంముక్క పెడతాను రా అని ఆశపెడితే ఏం వస్తాడు?

వింత వింత ఇంద్రజాల మహేంద్రజాల ప్రదర్శనలు సవాలక్ష చూశాక మామూలు మేజిక్ షోలు ఏం చూస్తాం? ఏం వుంటుందని చూడ్డానికి?



## కొత్త బాయ్‌ఫ్రెండ్

అమ్రితా అరోరాకి ఇప్పుడు కొత్త బాయ్‌ఫ్రెండ్ దొరికాడు. ఇంగ్లండ్‌కి చెందిన క్రికెటర్ ఉస్మాన్ అఫ్జల్‌తో అమ్రితా చెట్టాపట్టాలేసుకుని తిరుగుతోంది. బాలీవుడ్‌లో సుస్మితాసేన్ తరువాత అమ్రితాని లేడీ కాసనోవాగా చెప్పుకుంటారు. బాయ్‌ఫ్రెండ్స్‌ని మార్చడంలో అమ్రితా నెంబర్‌వన్‌గా మారిపోతోంది. మొదట కమాల్‌ఖాన్, తరువాత అస్మిత్ పటేల్, ఉపెన్ ఇలా చాలా పేర్లు చెప్పుకోవచ్చు. ఉస్మాన్‌కోసం అమ్రితా ఇంగ్లండ్ కూడా వెళుతోంది. 'మాది కేవలం స్నేహం మాత్రమే. ఎవరి హద్దుల్లో వాళ్ళుంటున్నాం' అంటోంది. నమ్మమంటారా!

చింపేసిన పేపరు మళ్ళీ అతికించడం, రిబ్బన్లు పూలూ, పూలు పావురాలూ అయిపోవడం అన్నీ చిన్నప్పట్నించీ చూస్తూనే వున్నాం. అమ్మాయిని నుంచోబెట్టి కత్తులతో అడ్డంగా నరుకుతూవుంటే అదంతా కనికట్టు అని ఆ పిల్ల ఝూమ్మంటూ నవ్వేస్తూ డబ్బాకిందనుంచి బయటకొస్తుందనీ తెల్సుకాబట్టే కూర్చుని చూస్తాం. లేపోతే హత్య ఆపండి అని అందరూ అరిచి ఆపేయరూ!!

ఏ మాటకీ ఆమాటే చెప్పుకోవాలి. ఈ మెజీషియన్లు అందరూ కూడా జీవనోపాధి కోసం గారడీలు చేస్తారు. ఆ విద్యలో ప్రావీణ్యం సంపాదించడం కోసం అహోరాత్రులూ కష్టపడతారు. పోటీ తట్టుకునేందుకు కొత్త కొత్త అంశాలు కనిపెడతారు. వాళ్ళకీ నియమాలున్నాయి. వాళ్ళకీ కష్టాలున్నాయి. యాభై డిగ్రీల టెంపరేచరున్నా చచ్చినట్టూ కోటేసుకుని పీకలదాకా గుండీలుపెట్టేసుకుని ఇంకా టైలూ అవీ కట్టేసుకుని ఈ అవస్తంతా దాచుకుని చిరునవ్వుతో ప్రదర్శనలివ్వాలి. కాస్త అటూ ఇటూ అయితే సర్వమంగళం.

ఇంత చేసి కూడా మేమే చేసేది కేవలం మాజిక్ మాత్రమే. ఉన్నది లేనట్లూ చూపించడం లేనిది వున్నట్లూ చూపించడం మా విద్య. మాకు ఏమీ సృష్టించడం చాతకాదు. అలా చాతనైతే ఇట్లా ప్లాస్టిక్ పువ్వులూ, రిబ్బను ముక్కలూ సృష్టించడం ఎందుకు లక్షణంగా రూపాయికట్టలో బంగారు కాసులో సృష్టించుకొంటాం కదా! అంటూ ధైర్యంగా చెప్పేస్తారు.

ఈ నల్లకోట్లూ పేకముక్కలూ ఏమీ లేకుండా గారడీ చేసే వాళ్ళ చేసే ప్రదర్శనలు చాలా బావుంటాయి. అవన్నీ నిత్యనూతనాలు. ఆ ఆశ్చర్యాన్నీ వినోదాన్ని ఏకకాలంలో కలిగిస్తాయి. అవన్నీ చూశాక ఇవేం చూస్తాం?

నా ఆలోచనల్లో వుండగానే మళ్ళీ ఫోన్ మోగింది,. అటువైపు నించీ సరస్వతి.

''ఏమిటి వదినగారూ! బొత్తిగా మమ్మల్ని మర్చిపోయారు'' అంటూ మొదలుపెట్టింది.

''ఎక్కడమ్మా క్షణం తీరికాలేదు, నయాపైసా ఆదాయం లేదు అన్నట్లు ఉంది నా పని'' అన్నాను.

''ఇవ్వాళ ఏమైనా సరే మీరు రావాలి'' అంది. నా వల్ల కాదన్నా విన్లేదు. పట్టుపట్టింది సరే అనక తప్పలేదు.

''భోజనానికి పిల్చినా రారు కాబట్టి కాఫీకి రండి'' అంది అతి మర్యాదగా.

వెనకటికి ఎవరో 'మా ఇంట్లో భోజనం పెట్టం గానీ తంజావూరు సత్రంలో తినకుండా వెళ్తే నన్ను తగలేసినంత ఒట్టు' అన్నాడట. అట్లాగే వుంటాయి ఈ పిలుపులు.

మధ్యాహ్నం సరస్వతి వాళ్ళింటికి వెళ్ళాను. ఆప్యాయంగా ఆహ్వానించింది. కుశలప్రశ్నలు వేసింది. మీకోటి చూపించనా వదినగారూ! అంది. చూపించు అన్నాను.

లోపలికివెళ్ళి ఒక నీలంరంగు వెల్వెట్ పెట్టె తీసుకొచ్చింది. తీసి చూశాను. కెంపులూ పచ్చలు ముత్యాలూ పొదిగిన నెక్లెస్, చెవుల దిద్దులు, ఉంగరం.

చాలా బావున్నాయి సరస్వతీ. ఎక్కడ కొన్నావు? అన్నాను.

''మొన్న ఈయన కేంపుకి వెళ్ళినప్పుడు విసుగేసి నేనూ వెంటవెళ్ళాను. ఈయనేమో మీటింగులంటూ ఆఫీసులోనే తిష్టవేసుకుని కూర్చున్నారు. నాకు బోరుకొట్టింది అలా బజారుకెళ్ళి హవాయి చెప్పులు కొనుక్కొద్దాం అని బయలుదేరాను. బజార్లో తిరుగుతూ వుంటే ఎవరో ఒకాయన కనిపించి మీరు ఫలాని పార్వతీశం గారి అమ్మాయి సరస్వతి గారు కదూ అన్నాడు.

అవునండి అన్నాను. అతనెవరో నాకు గుర్తురాలేదు. తీరా చూస్తే అతను మా ఆంజనేయులు. మా చిన్నతనంలో మా ఇంట్లో వారాలు చేసుకునే వాడు.'' అని చెప్పుకొచ్చింది సరస్వతి.

ఆ పిల్లాడికి ఈ సరస్వతి అన్నం వడ్డించి మంచి నీళ్ళు పోసేదిట. అంతేకాదు తన పాతపుస్తకాలనీ ఇచ్చేదిట. అతడు ఈవిడని అక్కగారూ అని పిలిచేవాడుట. ఆ తర్వాత అతను చదువుపూర్తి చేసుకుని దుబాయ్‌కెళ్ళి వామనమూర్తిలా ఎదిగాడుట. బోలెడంత సంపాదిస్తున్నాడుట. ఇప్పుడిలా మీరు కనిపించడం నాకెంతో సంతోషంగా వుంది అక్కగారూ

అన్నాడుట.

'నాకూ చాలా ఆనందంగా వుంది ఆంజనేయులూ' అందిట సరస్వతి. 'మా ఇంటికి రా' అందిట. అవన్నీ తర్వాత ఇంతకాలం మీ రుణం ఎలా తీర్చుకోవాలా అని కొట్టుకులాడిపోతున్నాను. పదండి మీకోసం ఏదైనా గిఫ్ట్ కొంటాను! అన్నాడుట. వద్దందిట సరస్వతి. కాదన్నాడుట అతను. ససేమిరా అందిట సరస్వతి. ఇలా కాసేపు వాదించుకున్నాక మీరు కాదంటే అదిగో ఆ లారీ కింద పడతాను అని బెదిరించేసరికి సరే అనక తప్పలేదుట. అదష్టవశాత్తూ ఎదురుగానే ఫేమస్ జ్యుయెలర్స్ షాపు కూడా వుండటంలో పని మరీ సులువైందిట. ధర విషయం ఆవిడకి చెప్పకండి అని సేల్స్‌మేన్‌కి ముందే చెప్పడం వల్ల వాళ్లీ విషయం రహస్యంగా వుంచారుట. కాబట్టి సరస్వతికి ధర కూడా తెలియదు పాపం.

ఈ స్టోరీని సూరజ్ బర్‌జీత్యాకి చెప్పేస్తే వున్న పాటున సిల్వర్ జూబ్లీ హిట్ తీసేస్తాడు. ఆ మాట సరస్వతితో అన్లేను కదా అందుకే' చాలా బావుందమ్మా సరస్వతీ. ఆనాడు మీ తండ్రిగారు చేసిన పుణ్యం ఈనాడు నీకీ విధంగా పనికొచ్చింది. పన్లో పనిగా గాజులు కూడా తీసేసుకోవాల్సింది'' అన్నాను.

''ఆ మాటే ఆంజనేయులు కూడా అన్నాడు వదినగారూ! రెడీగా లేవు'' అంది సరస్వతి.

''పోన్లే మీ ఆయన చేయిస్తాడులే'' అన్నాను.

''అంత అదృష్టం కూడానా వదినగారూ! ఈ మధ్య బొత్తిగా కటకటగా వుంది. పిల్లల స్కూళ్లకీ ఫీజులకీ బోలెడంత అయిపోతోంది. దానికి సాయం మా మావగారి బాధ్యత ఒకటి. మేము పంపిస్తేగాని వాళ్లకు గడవదు'' అంది దీనంగా.

ఆర్నెల్ల క్రిందట ఈ సరస్వతే నన్ను పిల్చి డైమంట్ సెట్ చూపించి మా మామగారు రెండెకరాల పొలం అమ్మి నాకూ నా తోటికోడలికీ చేయించారు. ఇప్పుడివన్నీ ఎందుకు మామయ్యగారూ అంటే అదేవిటమ్మా నాకు మాత్రం ఇంకెవరున్నారు. ఇదంతా మీదే కదా నా తరువాత ఇచ్చేది ఇప్పుడే ఇచ్చేస్తే మీరు అనుభవిస్తుంటే కళ్లారా చూసి ఆనందిస్తాను' అన్నారని చెప్పింది.

నిజం అయితే నిజం కాబట్టి గుర్తుంటుంది. కానీ కట్టు కథలు ఎన్నని గుర్తుంటాయి పాపం! నేను గుర్తు చెయ్యచ్చు. కానీ చెయ్యను. అన్నీ వింటూ ఆనందించడం నాకు సరదా! మిగిలిన వాళ్లలా ఎగతాళి చెయ్యను కాబట్టి నాకందరూ ఆప్తులే. నా దగ్గర ఏమీ దాచరు. చెప్పి వాళ్లూ ఖుష్. విని నేనూ ఖుష్.

ఇంకాసేపు కూర్చుని ఇక వెళ్లొస్తాను'' అని లేచాను. ''వెహికిల్ పాపని తీసుకురావడానికి వెళ్లింది. ఇంకాసేపట్లో వస్తుంది'' అంది సరస్వతి.

ఇదీ మామూలే ఓటెయ్యడానికి వాహనంలో తీసికెళ్తారు గానీ ఓటేశాక వాహనంలో ఇంటిదగ్గర దింపరుగా!

ఫర్వాలేదు నేను ఆటోలో వెళ్తాను అన్నాను. ఆటోపిలిపించింది. ఆటో ఎక్కాను. నవ్వు ఆగలేదు. ఆటోడ్రైవరు వెనక్కి తిరిగి చూశారు.

''పిచ్చిదాన్ని కాదు నాయనా! ఏదో గుర్తొచ్చి నవ్వుకొంటున్నాను నువ్వు పోనీ'' అన్నా.



## మండిపడుతున్న కత్రినా

సల్మాన్‌తో రాసుకుపూసుకు తిరుగుతున్న కత్రినా కైఫ్, విలేకరులు ఈ విషయం అడిగితే మాత్రం మండిపడుతోంది. నా సొంత గొడవ మీకెందుకు అంటోంది. పైగా ఈమధ్య తెలివిగా సమాధానాలు చెప్పడం మొదలుపెట్టింది. తాను ప్రేమ అనే భావనను ప్రేమిస్తున్నదట! త్వరలో రెండు సినిమాలు విడుదలవుతున్నాయి. అవి హిట్ అయితే కత్రినా దశ తిరిగినట్టే! కత్రినాకు హిందీ రాకపోయినా నేర్చుకుని మరీ నటిస్తోంది. తెలుగు ఒక్కముక్క రాకపోయినా మల్లీశ్వరిగా మారలేదూ!

పిచ్చి సరస్వతి. తను కళ్లు మూసుకుంటే లోకం అంతా కళ్లు మూసుకుంటదా! అందులోనూ మెరుపు ఉరుముకన్నా వేగంగా దూసుకెళ్లినట్లు ఈ విషయాలన్నీ అమితవేగంగా దూసుకొచ్చేస్తాయి.

వాళ్లాయన పురమాయించిన మెటీరియల్‌లో కొన్ని లారీలు కాయితంమీదే తప్ప భౌతికంగా కనిపించటం లేదట అని నాల్రోజుల ముందే చెవులు కొరుక్కున్నారు అందరూ. ఈ విషయం మీద నలుగురు ఫోన్లు చేసి నాతో చర్చించారు. ఏది ఏమైనా సిమెంటునీ, ఇనుమునీ పచ్చలూ కెంపులుగా మార్చేసే మాయాజాలం కళ్లారా చూట్టం థ్రిల్ కదూ!

నాల్రోజులు తిరగలేదు. ఇంకో మేజిక్. పొద్దున పన్నెండింటికి మా పనివాడు పరిగెట్టుకొచ్చాడు. ''అమ్మా, అమ్మా రాజారావు సారింట్లో దొంగలు పడ్డారుట'' అంటూ.

''అందరూ వెళ్తున్నారు. పోలీసులొస్తున్నారుట. పోలీసు కుక్కకూడా వచ్చేస్తోంది. మరీ మీరు వెళ్లారా? అని అడిగాడు.

వెళ్లకపోతే ఏం బావుంటుంది. పరామర్శకే కాబట్టి చీరెకూడా మార్చుకోకుండా బయలుదేరాను. అప్పటికే చాలామంది వచ్చేశారు. బయట లాన్లో మామిడి చెట్టుకింద కూర్చుని వున్నాడు రాజారావు. దూరంనించే ఏవిటిది? అని సైగచేశాను.

నా తలరాత అని ఆయన అక్కడినించి సైగచేశాడు. లోపలికి వెళ్లాను. సుజాత సోఫాలో కూర్చుని కళ్లు తుడుచుకుంటోంది. నన్ను చూడగానే ఏడిచేసింది. ''ఎంత కష్టం వచ్చిందమ్మానీకు!'' అని ఓదార్చాను.

''ఇదెక్కడి ఖర్మం. పట్టపగలు దొంగతనమా?'' అన్నారెవరో.

''నిజమే. ఓసారి వీళ్ల జాతకాలు ఎవరికైనా చూపిస్తే బావుండు. ఏదైనా గ్రహశాంతి చేయిస్తాడు'' మరెవరో సలహా చెప్పారు.

''అవును. మాకు తెలిసినాయన వున్నాడు జాతకం చూసి భూత భవిష్యత్ వర్తమానాలు అరిటిపండు ఒల్చి చేతుల్లో పెట్టినట్లు చెప్తాడు'' అంది ఒకావిడ.

ఇంతలో పోలీసు సైరన్ వినిపించింది. వాళ్లొచ్చి వాళ్ల పని చేసుకోవాలంటే మేమంతా అడ్డం. అందుకే బయటికొచ్చేసి లాన్లో కూర్చున్నాను. అక్కడ కుర్చీలు వేసేశారు. మంచినీళ్లా, టీలు అందిస్తున్నారు.

పోలీసులు వచ్చేశారు. కుక్కకూడా వచ్చేసింది. ఇన్వెస్టిగేషన్ మొదలైంది.

పెద్దవారిల్లు కాబట్టి పెద్ద అధికారే వచ్చారు. పోలీసులవైపునించీ.

పదింటికి అయ్యగారు ఆఫీసుకెళ్లారు. అమ్మగారు గుడికెళ్లారు. పిల్లలు స్కూలుకి వెళ్లారు. ఇంట్లో ఇరవైనాలుగ్గంటలూ వుండే పనివాడు బజారుకెళ్లాడు. అమ్మగారు తిరిగొచ్చేసరికి వెనకవైపు వాకిలి తీసి వుంది. బీరువా తాళం తీసి వుంది. తాళాలు బీరువాకే వున్నాయి. లోపల లాకరు మాత్రం ఖాళీ.

ఎవరో ఇంటి ఆనూపానూ తెలిసినవాళ్లు చేసిన పనే ఇది. కుక్కని వదిలారు. ఇంటి చుట్టూ తిరిగి రాజారావునీ, సుజాతనీ పనివాడు రామున్నీ చూసి మొరిగి వచ్చి నా పక్కన కూర్చుని కునుకు తీసిందా కుక్క.

ఇంకేం చేస్తుంది పాపం?

వేలిముద్రలు తీశారు. వాళ్ల ముగ్గురివే వున్నాయి.

ఏం పోయాయో చెప్పమన్నారు. ఏవో నగల గుర్తులు చెప్పింది. బరువు పది కాసులో, రెండు కాసులో, కాసో అంది. డబ్బు కూడా మూడువేలో ఏడువేలో వుంది అంది. ఏదీ స్పష్టంగా చెప్పలేదు.

''ఏం చెప్తుంది పాపం. జరిగిన సంఘటనకు షాక్‌లో వుంది'' అన్నారు.

''రాజారావు మాత్రం ఏమోనండీ ఇంట్లో ఏం వుంటాయో నేనంతగా పట్టించుకోను'' అని ముందే చేతులెత్తేశాడు.

పోలీసులేం చెయ్యాలో తెలియక తెల్లమొహం వేశారు. మళ్లీ కుక్కని వదిలారు. అది మళ్లీ ఓ రౌండు వేసొచ్చి పడుకుంది.

దొంగతనం జరిగాక ఏ వస్తువూ ముట్టుకోకూడదు. ఇంత మంది వచ్చి ఇల్లంతా అంగలం తొక్కేస్తే సాక్ష్యాలు చెదిరిపోతాయి అని విసుక్కున్నారు పోలీసువారు.

వాళ్లాయన పురమాయించిన మెటీరియల్‌లో కొన్ని లారీలు కాయితంమీదే తప్ప భౌతికంగా కనిపించటం లేదట అని నాల్రోజుల ముందే చెవులు కొరుక్కున్నారు అందరూ. ఈ విషయం మీద నలుగురు ఫోన్లు చేసి నాతో చర్చించారు. ఏది ఏమైనా సిమెంటునీ, ఇనుమునీ పచ్చలూ కెంపులుగా మార్చేసే మాయాజాలం కళ్లారా చూట్టం థ్రిల్ కదూ!

రాముల్ని పిల్చి అడిగాడు. నేను ఆ సమయంలో బజార్లో వున్నాను. కావలిస్తే సాక్ష్యం వుంది అన్నాడు రాములు.

మరోసారి విచారించారు పోలీసులు. ఇరుగూ పొరుగులని అడిగారు ఏమీ అధారాలు దొరకలేదు.

ఇంటి యజమానీ ఇల్లాలూ పిల్లలూ దొంగతనం చెయ్యరు కాబట్టి ఈ పనివాడి పనే ఇది అని తేల్చారు.

టీలు అందిస్తున్న రాముల్ని పద స్టేషనుకి అన్నారు. ఈ నాలుగు కప్పులు ఇచ్చివస్తానన్నాడు రాములు.

రాముల్ని పోలీసులు తీసికెళ్లాక మేమందరం కూడా వచ్చేశాం.

రాములు భార్యా తల్లీ రాజారావింటికొచ్చి ఏడిచారనీ, రాములు పోలీసు స్టేషన్లో కోడిపలావులవీ తింటూ బాగానే వున్నాడనీ ఆనోటా ఈ నోటా వింటూనే వున్నాం.

ఆరోజు స్టేషన్లో వుండి బయటికొచ్చేశాడు రాములు.

నిజం ఒప్పుకున్నాడట. చెల్లెలి పెళ్లికోసం డబ్బు కావాలి. బుద్ధి గడ్డితిని ఈ పనిచేశానని ఒప్పుకున్నాడుట. నెమ్మదిగా తీర్చుకుంటానన్నాడట.

''పోనీండి ఏం చేస్తాం అవసరం మనిషిని ఎంతకైనా దిగజారుస్తుంది. మనమూ పిల్లలు గలవాళ్లం వాళ్ల ఉసురు మనకెందుకు అని కేసు పెట్టలేదుట రాజారావు. అదీగాక పోయింది కూడా మూడుకాసుల బంగారం రెండువేలు క్యాషూ ఏనుట.

మరో రెండ్రోజులకి అసలు జరిగిందేవిటని నేరాలు ఘోరాలూ ప్రోగ్రాంలోలాగా వివరంగా బయటకొచ్చేసింది.

దొంగతనం జరిగింది నిజమే. అందులోనూ ఆనూపానూ తెలిసిన వాళ్లే చేశారు కాబట్టి బాంకు దోపిడీలాగా కష్టానికి ఫలితం దక్కేలా నగదూ నగలూ వున్నాయని స్పష్టం చేసుకునే దోచేశారు.

ముందుగా వచ్చిన సుజాతకి తెరిచివున్న బీరువాను ఖాళీ అయిన లాకర్నీ చూసి గుండె ఠారుమంది. భర్తకోసం ట్రై చేసింది. అతగాడు దొరకలేదు. వెంటనే పక్కరాష్ట్రంలో పోలీసు డిపార్ట్‌మెంట్‌లో పెద్ద పదవిలో వున్న అన్నగారికి ఫోన్‌చేసింది. నువ్వు లోకల్ పోలీసులకి కంప్లయింట్ ఇవ్వు. నేనిక్కడినుంచి ప్రెషరుపెడతాను. పోయిన సొమ్ము అణాపైసలతో రప్పించే బాధ్యత నాది అని హామీ ఇచ్చాడతగాడు.

అన్న చెప్పిన పనిచేసి భర్తకి ఫోన్‌చేసింది. ఈసారి అతను దొరికాడు. జరిగిందంతా విని నెత్తిబాదుకున్నాడు. చేసిన ఛండాలం చాలు. నోరెత్తకుండా ఓ మూల తగలడు నేనొస్తున్నాను. అని తిట్టాడు రాజారావు.

ఇంటికొచ్చి బామ్మర్దికి ఫోన్‌చేసి 'బావా దీన బాంధవా నువ్వే దిక్కు!' తీగ కదిలిస్తే డొంకంతా కదుల్తుంది. నా కొంప కొల్లేరవుతుంది. అన్నాడు. అరెరె. నేనాల్రెడీ ఫోన్ చేసేశాను. సర్లే నే చూసుకుంటాను. నువ్వో పని చేయ్. అని ఏం చెయ్యాలో చెప్పాడు.

భార్యాభర్త కలిసి బీరువాలోంచి కిందకి జారిపడిన బట్టలు సర్దేసి వేలిముద్రలు తుడిచేశారు. అంతలో రాములొచ్చాడు. వాడికి డబ్బాశ చూపించారు.

ఇకా తర్వాత జరిగింది అందరికీ తెలుసు. దొంగలెత్తుకుపోయింది పోగా మరికొంత నోళ్లు మూయడానికీ ఆమ్యామ్యాలకి వదిలినా ప్రమాదం తప్పిందని ఆనందపడ్డాడుట రాజారావు. పైకి చెప్పలేదుగానీ నగలుగాక నగదే పదిలక్షల పైమాటే పోయిందట అనుకున్నారు అందరూ.

ఈ గారడీ ముందు మెజీషియన్‌ని పెట్టెలో పెట్టి ప్రేక్షకులంతా తలో తాళం వేసి చూస్తుండగా కన్నుమూసి తెరిచేలోగా పెట్టెలో మనిషి బయటకొచ్చే పాత చింతకాయ ట్రిక్ ఎందుకు పనికొస్తుంది.

నా మాట విని మీరూ ఆ స్టేజిమీద చేసే గారడీల జోలికి పోకండి. మనచుట్టు పక్కల జరిగే మేజిక్కులు, ఉచితంగా చూసి తనివి తీరా ఆనందించండి. వాటికంటే ఇవి లక్షల రెట్లు బావుంటాయి. నాది గారంటీ!

★